ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -259 పేజీలు - 08 వెల - 04/- గురువారం 24 జూలై 2025

## విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది

నా వ్యాఖ్యలను కొందరు విమర్శిస్తున్నారు

వారంతా కూపస్థ మండూకాలు మాత్రమే

విశాఖలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్



## అరాచక పాలన

### మిథున్ రెడ్డి పరామర్శించిన పెద్దిరెడ్డి...

**జులై 23 ఆంధ్ర ప్రగతి**ఏపీ రాజకీయాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టై, ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆయనకు కోర్టు ఆగస్టు 1వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. ఈ సమయంలో.. జైల్లో ఉన్న తన కుమారుడిని పరామర్శించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మిగతాది 2లో...



# పెట్టుబడులకు గేట్‌వే ఏపీ...!!

**అపార అవకాశాలున్నాయి.. పెట్టుబడులతో రండి**

**యూఏఈ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు**

- ఏడాదిలో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- పారిశ్రామికవేత్తలకు నమ్మకం ముఖ్యం
- నేనే వారికి సమన్వయకర్తగా ఉంటా
- ఏపీలో విస్తృతంగా వనరులు ఉన్నాయి
- భారత్‌కు వచ్చాక ముందు ఏపీని చూడండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్-ఏపీ సదస్సులో సీఎం

విజయవాడ,**జులై 23 ఆంధ్ర ప్రగతి**సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. మిగతాది 2లో...




## పెట్టుబడులపై మరో ముందడుగు

- ప్రతిష్టాత్మక సంస్థల పెట్టుబడులు
- విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం
- సిఎం చంద్రబాబు సమక్షంలో 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం
- భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్


అమరావతి, **జులై 23 ఆంధ్ర ప్రగతి** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారుమిగతాది 2లో...



## ట్రంప్ వ్యాఖ్యల పై వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం

- భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం
- మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జులై 23 ఆంధ్ర ప్రగతి**భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ మిగతా2లో...



## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

**- మూడోరోజూ ఉభయసభలు వాయిదా**



**న్యూఢిల్లీ, జులై 23 ఆంధ్ర ప్రగతి** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావే శాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ మిగతాది 2లో...

## బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు
- వెనకబాటుతనం ప్రాతిపదికన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి
- తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా..
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, జులై 23 ఆంధ్ర ప్రగతి**తెలంగాణ ప్రభు త్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించక పోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ మిగతాది 2లో...



# పెట్టుబడులకు గేట్‌వే ఏపీ...!!

(మొదటి పేజి తరువాయి)

ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు- భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత



నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ - యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# పెట్టుబడులపై మరో ముందడుగు



(మొదటి పేజి తరువాయి)

. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ- కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టె-క్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది.

గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్క్ నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ-లో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టు-బడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టు-బడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది

### నా వ్యాఖ్యలను కొందరు విమర్శిస్తున్నారు

### వారంతా కూపస్థ మండూకాలు మాత్రమే

### విశాఖలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్

విశాఖపట్నం, **జులై 23 ఆంధ్ర ప్రగతి** తనకు విశాఖతో మంచి అనుబంధం ఉందని అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఇదే విషయాన్ని చెబితే.. 'పవన్‌కల్యాణ్ ఎక్కడికి వెళ్తే అక్కడే పుట్టాను.. అక్కడే పెరిగాను అంటాడు' అంటూ కొందరు విమర్శిస్తుంటారని, అయితే వాళ్లంతా కూపస్థమండూకాలని, అంతకు మించి ఆలోచించలేరని చురకలంటించారు. తన పేరే పవన్ అన్న ఆయన.. అంతా ఉంటానని అన్నారు. పవన్‌కల్యాణ్ కీలక పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' విశాఖలో ప్రీ-రిలీజ్ వేడుక జరిగింది. ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది. నటనలో ఓనమాలు ఇక్కడే దిద్దుకున్నా. నా గురువు సత్యానంద్ ఉత్తరాంధ్ర ఆటాపాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు. ఆయన వద్ద నటన కాదు.. ధైర్యంగా ఎలా ఉండాలో నేర్చుకున్నా. ఆయన నాకు జీవిత పాఠాలు నేర్పారు. చిన్నప్పటి నుంచి నాకు కోరికలు ఉండేవి కావు. అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది. సినిమాలు చేయాలని, డబ్బులు సంపాదించాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నప్పుడు ధైర్యంగా చెప్పాలని సత్యానంద్ నేర్పించారు. అన్నయ్య, వదినలు నన్ను నమ్మారు. వాళ్లే నాకు కనిపించే దైవాలు. నటన కన్నా కూడా నాకు సినిమా మేకింగ్‌పై ఆసక్తి ఏర్పడింది. నేను ఏ సినిమా చేసినా ఒక టెక్నీషియన్‌గా ఆలోచిస్తా. అందుకే నిజ జీవితంలో ఏం చేయగలనో అదే నా సినిమాల్లో చేస్తానని అన్నారు. మనం ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే దర్శకుడు క్రిష్ కారణం. ఆయనే ఈ కథను తీర్చిదిద్దారు. అంతేకాదు, 20-30శాతం షూటింగ్ కూడా ఆయనే పూర్తి చేశారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నా, జ్యోతికృష్ణ ఈ మూవీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. నేను చేయాల్సిన పని మాత్రమే చేస్తా. ఫలితం దేవుడికి వదిలేస్తా. గతంలో నియంతృత్వ పోకడలు కలిగిన వ్యక్తుల్ని ఎదుర్కొన్నామంటే అది మీరిచ్చిన ప్రోత్సహమే కారణం. ఫిల్మ్ మేకింగ్‌కు కుల, మతాలు లేవు. మేమంతా మీకు ఆనందం కలిగించడానికి ప్రయత్నం చేస్తాం. అలాంటి నేను ఈ సినిమా మేకింగ్ విషయంలో భయపడుతూ ఉండేవాడిని. ప్రేక్షకులను అలరిస్తుందా? అని అనుకునేవాడిని. కానీ, క్రిష్ టీజర్ విడుదల చేసి వాటిని పటాపంచలు చేశారని అన్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి లేకపోతే, 'హరి హర వీరమల్లు' మూవీ లేదు. మేమెంత బాగా చేసినా, దానిని ముందుకు తీసుకెళ్లే నేపథ్య సంగీతం, పాటలు బాగోలేకపోతే మూవీ ఆకట్టు-కోదు. అకాడమీ అవార్డు విన్నర్ మనతో కలిసి ప్రచారం చేస్తున్నారంటే అది మన అదృష్టం. 'నాటు- నాటు-' యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందంటే, అందరి హీరోల్లాగే తన మూవీకి టికెట్ రేట్లు- పెంచుకునేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు, ఈ మూవీ విజయం సాధించాలని పోస్ట్ చేసిన మంత్రి నారా లోకేశ్‌కు పవన్‌కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# అరాచక పాలన

.. వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న తన కుమారుడు మిథున్ రెడ్డిని ఇవాళ వైసీపీ నేతలతో కలిసి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా... గత టీడీపీ హయాంలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని, ఇవాళ కూటమి సర్కార్ లోనూ దానికి మించి మద్యం అవినీతి జరుగుతోందని పెద్దిరెడ్డి ఆరోపించారు. ఈ ఏడాది కాలంలోనే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిందని.. నిత్యం అవినీతి సొమ్ముతో జేబులు నింపుకోవడంలోనే చంద్రబాబు నిమగ్నమయ్యారని అన్నారు. ఈ క్రమంలో దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాంకు చంద్రబాబు ప్రభుత్వం తెరతీసిందని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఈ క్రమంలో... ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అక్కడ ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను తీసేసి, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిందని.. అయితే వైసీపీ హయంలో ఏపీలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం దుకాణాలను తీసుకుని, ప్రభుత్వమే వాటిని నిర్వహించిందని పెద్దిరెడ్డి గుర్తుచేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏ డిస్టిలరీలకు కొత్తగా అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. దీనికి పూర్తి విరుద్ధంగా చంద్రబాబు సర్కార్ మాత్రం... ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లిక్కర్ దుకాణాలను తీసేసి, ప్రైవేటు వారికి అప్పగించారని.. మద్యం రేట్లు ఎమ్మార్పీని ఉల్లంఘించి అధిక రేట్లకు విక్రయిస్తున్నారని.. ఏపీలో మద్యం డోర్ డెలివరీ అవుతుందని.. ప్రతి గ్రామం, వార్డుల్లో బెల్ట్ షాప్ లు నడుస్తున్నాయని పెద్దిరెడ్డి విమర్శించారు. వాస్తవానికి 2014-19 టీడీపీ పాలనలో ఆఖరి సంవత్సరంలో వచ్చిన ఏడాది మద్యం ఆదాయం కేవలం రూ.17వేల కోట్లు మాత్రమేనని చెప్పిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి... తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ హయాంలో ఆఖరి ఏడాది వచ్చిన మద్యం ఆదాయం రూ.25 వేల కోట్లు అని తెలిపారు. పైగా మద్యం అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఇక... గతంలో మద్యాన్ని నియంత్రించేందుకు వైసీపీ ప్రభుత్వం పనిచేస్తే.. చంద్రబాబు మాత్రం మద్యాన్ని అడ్డు పెట్టుకుని తన అవినీతి దాహం తీర్చుకునే ప్రయత్నం ప్రారంభించాడని అన్నారు. ఈ సందర్భంగా తనపై ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులకు భయపడేది లేదని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు.

# లయన్స్ క్లబ్ జిల్లా నూతన ప్రాంతీయ చైర్మన్ పి.వి. సుధాకర్ రెడ్డి.

**నియామక పత్రం పంపిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ.**

**సుధాకర్ రెడ్డిని అభినందించిన ఎ.వి.ఆర్ ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ.**

**గతంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా, జోనల్ చైర్మన్ గా సేవలందించిన సుధాకర్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 23:**

లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సేవా సంస్థ నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రాంతీయ చైర్మన్ గా నంద్యాల లయన్స్ క్లబ్ కు చెందిన పివి సుధాకర్ రెడ్డిని ఎంపిక చేసి లయన్స్ గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నియమించారు. సుధాకర్ రెడ్డి గత సంవత్సరం జోనల్ చైర్మన్ గా,2023-24 సంవత్సరంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా చేసిన విశేష సేవలను గుర్తించి ప్రాంతీయ చైర్మన్ గా ఎంపిక చేసినట్టు లయన్స్ గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ తెలిపారు. నంద్యాల, నంద్యాల సేవా ప్రగతి,బేతంచెర్ల ,డోన్, , ఆదోని,కర్నూల్ నగరంలోని నాలుగు క్లబ్ లతో కలిపి ఏర్పాటు చేసిన రీజియన్ కు సుధాకర్ రెడ్డి చైర్మన్ గా వ్యవహరించి ఈ క్లబ్బులలో సేవా కార్యక్రమాలను పర్యవేక్షించి తద్వారా నంద్యాల కర్నూలు జిల్లాలో లయన్స్ క్లబ్బుల సేవా కార్యక్రమాలు విస్తృతం చేయడానికి ఈ సంవత్సరం కృషి చేయవలసి ఉంటుంది.



లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ గా ఎంపికైన పి.వి .సుధాకర్ రెడ్డి

ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఆయా పట్టణాలలో సేవా కార్యక్రమాలు ప్రజలకు చేరడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సుధాకర్ రెడ్డి ప్రాంతీయ చైర్మన్ గా ఎంపికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆడిటర్ వంకదారి గోపాల్ ,భవనాసి నాగ మహేష్, కసెట్టి చంద్రశేఖర్, రవి ప్రకాష్ ,శ్రీకాంత్, ఎంపీవీ రమణయ్య, బైసానీ రమేష్, మనోహర్ రెడ్డి, బాల అకాడమీ రవీంద్ర, అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ లు అభినందనలు తెలిపారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి.

## సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి.

**ఆంధ్ర ప్రగతి మహానంది, జులై 23:**



ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్లో ఉన్న రైతులకు వెంటనే పూర్తిచేయాలని, రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో వివిధ గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఈ ఖరీఫ్ సీజన్లో రైతు వేసిన ప్రతి పంటను సర్వే నంబర్ వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా పంట నమోదు చేయాలన్నారు.వారాంతపు పంట విస్తీర్ణ నివేదికలను తప్పకుండా అందజేయాలన్నారు.కౌలుకు తీసుకున్న ప్రతి సాగుదారునికి కౌలు రైతు కార్డులు ఇప్పించాలని, అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి గ్రీవెన్స్ ఉన్న రైతుల వివరాలను వెంటనే గ్రీవెన్స్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ఎన్పీసీఐ లింకు కానీ రైతులకు సమాచారం అందించాలన్నారు.కౌలు రైతులకు బ్యాంకులో రుణాలు ఇప్పించాలని, దిగుబడి, వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ పథకాలకు సంబంధించి పంటల, ప్రీమియం వివరాలను రైతులకు తెలియజేసి, రైతులు పంట బీమా చేసుకొనే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.వరి పంటకు ఎకరాకు రూ 800, మొక్కజొన్నకు రూ 660, కంది పంటకు రూ 400, మినుము పంటకు రూ 190, అరటి పంటకు రూ 2750 ప్రీమియం చెల్లించాలన్నారు. వరి పంటకు ప్రీమియం చెల్లించడానికి ఆగస్టు 15 వరకు సమయం ఉందని, అరటి, మొక్కజొన్న, మినుము, కంది పంటలకు ప్రీమియం చెల్లించడానికి జూలై 31వ తేదీ అని తెలిపారు.వరి పంటను గ్రామం యూనిట్ గా అరటి, మొక్కజొన్న, మినుము, కంది పంటలను మండలం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు. పంట నమోదు, పంట బీమా చేసుకోవడం వలన కలుగు ప్రయోజనముల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఉద్యాన అధికారి హరేంద్ర మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అరటి పంటకు సిగతోక ఆకుమచ్చ తెగులు ఆశించిందని, దీని నివారణ చర్యలు గురించి గ్రామాలలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పొలాలకు వెళ్లి పంట రకము వారీగా పంట నమోదు చేయాల్నారు. అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్లో పంటకోత ప్రయోగాల్ని పకడ్బందీగా చేపట్టాలని, పంట కోతకు ముందు సూపర్వైజర్ అధికారులకి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, లావణ్య, గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బంది, ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలి.

**సిపిఐ మండల కార్యదర్శి శివయ్య.**



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 23:**నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం లో స్థానికంగా గ్రామాలలో ఉన్నటువంటి చదువుకునేటువంటి నిరుద్యోగ యువతకు సిమెంట్ ఫ్యాక్టరీలలో ఎటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించుకోవడానికి వారి పొలాలు ఇచ్చిన తర్వాత వారికి ఉద్యోగ అవకాశాలు. ఇవ్వకుండా పక్క జిల్లాలో నుంచి వచ్చినటువంటి వారికి మరియు ప్రక రాష్ట్రాల నుండి వచ్చినటువంటి వారికి ఎక్స్పీరియన్స్ ఉందని వారికి అవకాశాలు కల్పిస్తూ వీరిని నిష్ప్రయోజకులుగా తయారు చేస్తున్నారు, పైగా నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు ఇస్తానని చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం లేక నిరుద్యోగ భృతి లేక యువకులు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున ఈనెల 30 31న డోన్ లో జరిగే సిపిఐ నంద్యాల జిల్లా మహాసభలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తీర్మానం చేసుకొని ఉద్యమాలకు సిద్ధమవుతామని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి చేతి వృత్తిదారుల సంఘం నాయకుడు శివ నాగయ్య సిపిఐ మండల సమితి సభ్యులు మద్దిలేటి సుబ్రహ్మణ్యం కుళాయి స్వామి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 23:**

నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస రెడ్డి ని ఆయన ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.ఈ సందర్భంగా తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ గతంలో నంద్యాలలో పోలీస్ ఆఫీసర్ గా పనిచేసి పట్టణ ప్రజల మన్ననలు పొందిన శ్రీనివాసరెడ్డి సారే మళ్లీ నంద్యాలకు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గా చాలా సంతోషంగా ఉందన్నారు.

# ఎస్. వి.జగన్మోహన్ రెడ్డి ఉదారత.

**2,50.000. సొంత నిధుల నుంచి పాల ఉత్పత్తిదారులకు పంపిణీ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 23:** గతంలో విజయ పాల డైరీ చైర్మన్ గా పనిచేస్తున్న ఎస్.వి జగన్మోహన్ రెడ్డి. రుద్రవరం మండల పై దృష్టి సారించారు.ఆయన ప్రజలకు మరింత సేవ చేసేందుకు ముందుకు దూసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.ఇందులో భాగంగా ఎస్.వి. జగన్మోహన్ రెడ్డి, మండలంలోని ఎర్రగుడి దీన్నే పంచాయతీలోని మజర గ్రామమైన మాచినేని పల్లె గ్రామాన్ని ఎంపిక చేసుకున్నారు. విజయ్ డైరీ పాల చైర్మన్ గా ఉన్న సమయంలో ప్రజలకు బర్రెల సబ్సిడీ లోన్లు ఇప్పించారు ఇప్పుడున్న సమయంలో విజయ డైరీ అధిష్టాన మేరకు ప్రతి పాల ఉత్పత్తిదారునికి 1, లీటరుకు పాలపై అదనంగా రెండు రూపాయలు చెల్లించేందుకు ముందుకు వచ్చింది. దీనికి అనుగుణంగానే మరో ముందడుగు వేసేందుకు ఎస్.వి జగన్మోహన్ రెడ్డి ఆయన సొంత నిధులతో పాల ఉత్పత్తిదారునికి లీటరుకు మరో రెండు రూపాయలు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. సుమారు గ్రామంలో 35 మంది పాల ఉత్పత్తిదారులు ఉండగా వారికి లీటర్ పాలపై అదనంగా రెండు రూపాయల ప్రకారం సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు చెల్లించేందుకు ముందుకొచ్చినట్లు పలువురు ఉత్పత్తిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ పంచాయతీ కార్యదర్శి మహేష్ మందపాటి రవి, సుబ్రహ్మణ్యం, కేశవ, శేఖర్, వీరభద్రుడు, మరియు మాచినేనిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై విస్తృత తనిఖీలు.

**కోవెలకుంట్ల టౌన్ నందు తనిఖీలు 300 సౌభాగ్య పౌడర్ ప్యాకెట్లు సీజ్. -ఇన్స్పెక్టర్ హనుమంత నాయక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 23:**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆయా సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని సీఐ మరియు ఎస్సై లు వారి వారి స్టేషన్ల పరిధిలో నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై తనిఖీలు నిర్వహించడం జరిగింది.నంద్యాల జిల్లా కలెక్టర్ వారు సౌభాగ్య పౌడర్ ఎక్కడ అమ్మకూడదని ఇచ్చిన నిషేధిత ఉత్తర్వులు మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ ఆధ్వర్యంలో కోయిలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. హనుమంత్ నాయక్, కోయిలకుంట్ల ఎస్సై మల్లికార్జున రెడ్డి గారి ఆధ్వర్యంలో నేడు కోవెలకుంట్ల పట్టణం నందు గల వివిధ కిరాణా షాపులు,బడ్డీ కోట్లు, వివిధ వ్యాపార సముదాయాలలో తనిఖీలు నిర్వహించగా సుమారు 300 సౌభాగ్య పౌడర్ ప్యాకెట్ లను కనుగొని వాటిని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంత నాయక్ మాట్లాడుతూ ఈ



సౌభాగ్య పౌడర్ అనేది జిల్లాలో నిషేధిత ఉత్పత్తుగా జిల్లా కలెక్టర్ గారు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వీటిని ఎవరు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది.

ఒకప్పుడు మహిళలు ఇంటి ముందు పేడతో అలంకరించేవారు. ప్రస్తుత పరిస్థితులలో ఈ సౌభాగ్య పౌడర్ అందుబాటులోకి రావడం వలన వీటిని ఎక్కువగా వినియోగిస్తూ ఉన్నారు. ఈ పౌడర్ నందు విషపూరిత కెమికల్ ఎక్కువ మోతాదులో ఉండడం వలన కుటుంబాలలో ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు మహిళలు ఈ నిషేధిత ఉత్పత్తిని క్షణికావేశంలో తాగడం వలన చనిపోయే ప్రమాదం ఉంది.




అందువలన జిల్లా కలెక్టర్ గారు ఈ పౌడర్ ను నిషేధిత ఉత్పత్తిగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కావున ఎట్టి పరిస్థితులలో వ్యాపారులు విక్రయించరాదు. ఒకవేళ పోలీసు వారి ఉత్తర్వులను ఎవరైనా బేఖాతరు చేసిన ఎడల అట్టి షాపు యాజమాన్యం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించి సీజ్ చేసిన 300 సౌభాగ్య పౌడర్ ప్యాకెట్లను వారి సమక్షంలో కాల్చి వేయడమైనది.

# రాజరాజేశ్వరి స్కూల్ నందు రోడ్డు భద్రత, డ్రగ్స్,ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం.

**సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 23 వ**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ సీసీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో గడివేముల మండలం రాజరాజేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లోని ప్రాథమికోన్నత విద్యార్థులకు రోడ్డు భద్రత ,ర్యాగింగ్ మరియు మాదకద్రవ్యాల వలన కలిగే పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు రోడ్డు భద్రత యొక్క



ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు చిన్న వయస్సు నుండే రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలను పాటించడం మరియు అనుసరించడం ప్రోత్సహించడం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించాము.చిన్నతనం నుండి పిల్లలను సన్మార్గంలో నడిపించాలని ఉద్దేశంతో ఈ వయసులో పిల్లలు త్వరగా గ్రహిస్తారు కాబట్టి, ఈ విలువలను ముందుగానే పెంపొందించడం వల్ల భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ప్రవర్తనకు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు.సమాజంలో సురక్షితమైన రహదారి అలవాట్లను కలిగి ఉండాలని మరియు కొత్త మోటార్ వెహికల్ యాక్ట్ నియమాలు మరియు జరిమానాలు ,ట్రాఫిక్ నియమ నిబంధనలు, అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఓవర్ లోడ్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన బీమా యొక్క ప్రాముఖ్యత మరియు ర్యాగింగ్ మరియు దాని పరిణామాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.

# వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

**ఉద్యోగసంఘాలకు మినహాయింపులపై స్పష్టత ఇవ్వాలి**

**ఇటీవలి బదిలీలపై లెక్కలు తేల్చాలన్న మంత్రి సత్యకుమార్**



అమరావతి,**ఆంధ్ర ప్రగతి:**వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల పక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు. మంత్రిత్వ శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల పక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు. వైద్యారోగ్య శాఖ పరిధిలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లో వేలాది మంది రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తారు. ఈ మూడు స్థాయిల్లో పలు సంఘాల ప్రతినిధులకు మినహాయింపు ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురవడంతో ఇతర సిబ్బంది నుండి తీవ్ర అభ్యంతరాలు వెల్లడైయ్యాయి. గుర్తింపు పొందిన సంఘాల ప్రతినిధులకు 9 సంవత్సరాల మినహాయింపును ఇచ్చే విషయంలో వివిధ రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మినహాయింపును ఒకే విడతలో ఇవ్వాలా, వేరువేరు కాలాల్లో అన్వయించాలా అన్న అంశంపై స్పష్టత కొరవడడంతో...దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు ప్రతినిధులు 15-20 సంవత్సరాల పాటు- ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. తదుపరి సాధారణ బదిలీల్లో ఈ విషయంపై స్పష్టమైన విధానాన్ని అవలంబించడానికి తగు ప్రతిపాదనల్ని రూపొందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సూచించారు. పలు సంఘాలు బదిలీల నుంచి తమ ప్రతినిధులకు మినహాయింపులు కోరుతున్న నేపథ్యంలో ఆయా అంశాలపై స్పష్టత రూపొందించాలని మంత్రి కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 24 జూలై 2025

# ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై వేటు

**అమరావతిజూలై 23(ఆంధ్ర ప్రగతి**

ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. డిప్యూటీ సూపరింటిండెంట్ రమేశ్, జైలర్ రఫీ అనే ఇద్దరు జైలు అధికారులను సస్పెండ్ చేస్తూ జైళ్ల శాఖ డీజీ ఉత్తర్వులు జారీ చేశారు. జైలర్ రఫీ ఇటీవలే కడప నుంచి అనంతపురం జైలుకు బదిలీ అయ్యారు. అయితే, ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు సెల్ ఫోన్లు ఇచ్చారని ఈ ఇద్దరు అధికారులపై ఆరోపణలు వచ్చాయి. ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురిని సస్పెండ్ చేశారు. కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ నివేదిక ఆధారంగా జైళ్ల శాఖ డీజీ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో స్మగ్లర్ జాకీర్ నుంచి జైలు అధికారులు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కడప రిమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేసి 3 ఫోన్లు అప్పగించారు. కాగా, ఈ వ్యవహారంలో కడప జైలులో డీఐజీ రవికిరణ్ విచారణ కొనసాగుతోంది.

# శ్రీశైలంలో వైభంగా ఆరుద్రోత్సవం



**శ్రీశైలం,జూలై 23ఆంధ్ర ప్రగతి**శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలం నుంచి క్రిష్ణగిరి మోడల్ పాఠశాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలి.

## ఏఐఎస్ఎఫ్ డిమాండ్.

**వెల్దుర్తి మండలం నుంచి క్రిష్ణగిరి మండలానికి కనీసం బస్సు లేకపోవడం బాధాకరం బస్సు సౌకర్యం కల్పించకపోతే ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తాం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న హెచ్చరిక**

**బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులకు బస్సు పాసులు మంజూరు చేయాలి.**




**ఆంధ్ర ప్రగతి వెల్దుర్తి జులై 23:**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలోన విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకుని వెల్దుర్తి మండలం లోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పాల్గొన్నారు ఆయనతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ లు పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి మండలం నుంచి క్రిష్ణగిరి మండలంలోని మోడల్ పాఠశాల దాదాపుగా 12 కిలోమీటర్ల దూరంలో ఉందని వెల్దుర్తి మండలం నుంచి ఆ యొక్క మోడల్ పాఠశాలకు దాదాపుగా 150 మంది విద్యార్థులు వెళ్తా ఉన్నారని గతంలో కూడా అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా వెల్దుర్తి నుంచి క్రిష్ణగిరి మోడల్ స్కూల్ వరకు ఇప్పటికి కూడా బస్సు సౌకర్యం కల్పించలేదని ఇది చాలా దారుణమైన విషయమని, ప్రస్తుతం వర్షాకాలం వచ్చినందువల్ల విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తూ ఉంటే చాలా ఇబ్బంది కరంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నారు అని, ఒక ఆటోలో 25 మంది విద్యార్థులు ఒకరి మీద ఒకరు కూర్చొని వెళ్తా ఉన్నారని దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారు ఇవేవీ పట్టించుకోకుండా అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నారని తక్షణమే వెల్దుర్తి మండలం నుంచి కృష్ణగిరిలోని మోడల్ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల ప్రాణాలకి భవిష్యత్తులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గానీ డిపో మేనేజర్ గారు గానీ ఉన్నటువంటి ఎమ్మెల్యేలు గానీ తక్షణమే చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. క్రిష్ణగిరి మండలం లో కూడా గతంలో వైసిపి ప్రభుత్వం నుంచి ఉన్న మాజీ ఎమ్మెల్యే అదే మండలానికి చెందిన వారిని ప్రస్తుతం టిడిపి నుంచి ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే గారు కూడా అదే మండలానికి చెందిన వారిని కానీ విద్యార్థులు ఇంత ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నా ఏ మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమైనటువంటి విషయమని ఇప్పటికైనా గాని ఉన్నటువంటి ప్రస్తుత మాజీ ఎమ్మెల్యేలు కూడా కొంచెం చొరవ తీసుకొని క్రిష్ణగిరి మోడల్ స్కూల్ కి విద్యార్థుల బస్సును నడిపి విద్యార్థులకు బస్సు పాసులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారూ. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అడవి రాముడు. హేమంత్.నందు. సాయి తేజ.సిపిఐ మండల నాయకులు చిన్నమాదులు శివ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులు బెదిరింపులు బ్లాక్ మెయిల్.

**ఆంధ్రప్రగతి శిరివెళ్ల జూలై 23:**

మండల సర్వేయర్ చిన్న మల్లయ్య దృష్టికి సిరివెళ్ల మండలం నుండి గత కొన్ని రోజులుగా తన పరిధిలో పరిష్కారం కానీ సివిల్ సమస్యలను తీసుకువస్తూ వేధింపులకు బెదిరింపులకు బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సిరివెళ్ల మండల కేంద్రంతో పాటు సమీప గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా కోర్టు పరిధిలో ఉన్నటువంటివి బలమైన తకరారులో ఉన్నటువంటి తీసుకురావడం సర్వే రిపోర్ట్ లిఖితపూర్వకంగా ఇవ్వమని బెదిరించడం జరుగుతున్నట్లు తెలిసింది.

పలుమార్లు నోటీసులు జారీ చేసి సచివాలయ సర్వేయర్ల ఆధ్వర్యంలో మండల సర్వేయర్ కొలతలు వేస్తున్నప్పటికీ సర్వే కొలతలు పూర్తి అయిన తరువాత సంతకాలు పెట్టకుండా తిరిగి సర్వే కొలతలు వేయాలని ఉన్నతాధికారులకు అర్జీలు పెట్టడం పరిపాటిగా మారింది.

ఇరువురు స్థల యజమానులు సచివాలయ సర్వేయర్లు తలారులు తదితర సిబ్బంది ద్వారా కొలతలు పూర్తి అయిన తరువాత సంతకాలు పెట్టకపోవడం పట్ల ఉద్దేశం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇటీవల ఒక స్థల యజమానినీ తానేనంటూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలుమార్లు సర్వే కొలతలకు అర్జీ ఇవ్వడం అర్జీని ఆధారంగా చేసుకొని నోటీసులు జారీ చేయడం కొలతలు వేయడం చివరకు సంబంధిత వ్యక్తి



కొలతలు పూర్తి అయ్యాక సర్వేకు హాజరైనట్లు సంతకాలు పెట్టకుండా వెళ్లిపోవడం తిరిగి ఫిర్యాదు చేయడం పరిపాటిగా మారింది.

అయితే చివరి మూడవ నోటీసుకు ఏకంగా మండల సర్వేయర్ సచివాలయ సర్వే సిబ్బంది తలారులనే హద్దురాళ్ళు వేయమని బెదిరింపులకు వేధింపులకు పాల్పడిన సంఘటనను కొందరు రైతులు లిఖితపూర్వకంగా ప్రస్తుత తాసిల్దార్ విజయ కి సైతం ఫిర్యాదు చేశామన్నారు.

. నీతికి నిజాయితీకి మారుపేరుగా ఖచ్చితమైన సర్వే కొలతలతో వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకు వెళుతున్న మండల సర్వేయర్ చిన్న మల్లయ్య పై కొందరు నిరాధారమైనటువంటి ఆరోపణలు చేస్తూ ఆయనను మానసికంగా వేధిస్తున్నారనీ తెలిసింది. ఒక ఎస్సీ అధికారి అయినందున ఆ సర్వే అధికారికి ఏ మాత్రం విలువ ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలను సిరివెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసే యువచనలో మండల తాసిల్దార్ చిన్న మల్లయ్య ఉన్నట్లు సమాచారం.

ఇటీవల కాలంలో

అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములకు, కోర్టు పరిధిలో ఉన్న భూములకు, సమస్యాత్మక భూములకు సర్వే ఎంజాయ్మెంట్ రిపోర్ట్ కావాలంటూ మండల సర్వేయర్ చిన్న మల్లయ్య కు తీవ్ర వేధింపులు బ్లాక్ మెయిలింగ్ లు బెదిరింపులు ఎదురవుతున్నట్లు అనేక సంఘటనలు ఆధారాలుగా ఎవిడెన్స్ గా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.

ఒక మండల స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోకుండా సర్వే ఎందుకు పూర్తి కాలేదు అనడం, సర్వే రిపోర్టు పలానా వ్యక్తికి ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యాత్మక భూములకు సర్వే రిపోర్ట్ ఇస్తే ఉద్యోగరీత్యా న్యాయస్థానం రీత్యా విధి నిర్వహణలో ఆటంకాలు లీగల్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ మండల స్థాయి అధికారికి తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు ఏది ఏమైనా నీతి నిజాయితీ గల మండల సర్వేయర్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం ఒక ఎస్సి సామాజిక వర్గ ఉద్యోగిని అవమానించడమే అని వారిపై త్వరలో కేసు నమోదుకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

# పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం...

## పోస్టర్ విడుదల చేసిన మంత్రి నాదెండ్ల

**అమరావతిజూలై 23(ఆంధ్ర ప్రగతి**



ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 %-% పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం అనంతరం ఆయన అధికారులతో కలిసి పీ4 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం వివరాలతో త్వరలో **www.zeropovertyp4.ap.gov.in** వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన తెనాలి వాసుల సహకారం తీసుకుంటామని, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళికను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువ మంది మహిళలకు, యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా, 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన మద్దతు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చడమే పీ4 ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.తెనాలి నియోజకవర్గంలో సుమారు 14,280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని, వారికి అండగా నిలిచేందుకు 376 మంది వ్యక్తులు ముందుకు వచ్చారని మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరు దాదాపు 3,289 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. డేటా వెరిఫికేషన్ అనంతరం, వీరి సహాయంతో ఆ కుటుంబాలకు ఉపాధి, విద్యకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సహాయం వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు.త్వరలో తెనాలిలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్‌గా మారుతుందని మంత్రి నాదెండ్ల ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి. సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

**దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం**

**త్వరలోనే యాప్ రూపొందిస్తాం**

**అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి**

**ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు**

**సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష**

**అమరావతిజూలై 23(ఆంధ్ర ప్రగతి**ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటు-న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు-, సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను




పర్యవేక్షించనున్నట్లు- తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు- భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు- మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు- మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు- శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు- మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు- మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది. ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు. జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. కాగా ఈ ప్రక్రియకు సంబంధించిన ఇప్పటికే పలు కీలక కార్యాచరణలు ప్రారంభమైనట్లు కమిషన్ వెల్లడించింది. లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసినట్లు తెలిపింది. అలాగే రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌లను కూడా ఖరారు చేశారని సమాచారం. త్వరలోనే ఉపరాష్ట్రపతి ఎ?న్నికలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పీ. పవన్ తెలిపారు.


## గాజాలో పెరుగుతున్న ఆకలి చావులు..

## 48 గంటల్లో 20 మంది మృతి



ఇజ్రాయెల్ బలగాల దిగ్బంధనంలో విలవిల్లాడుతున్న గాజా ప్రాంతంలో ఆకలి చావుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గడచిన 48 గంటల్లో ఈ ప్రాంతంలో 20 మంది ఆకలితో మరణించారని హమాస్ మంగళవారం ప్రకటించింది. ఇది దిగ్భ్రాంతికర పరిణామమని పాలస్తీనాలో హమాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్యశాఖ డైరెక్టర్ మునీర్ అల్ బరష్ అన్నారు. గాజాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి మొత్తం 88 మంది ఆకలి చావులకు గురయ్యారనీ, వారిలో 20 మంది గత రెండు రోజుల్లోనే మృతిచెందడం విషమిస్తున్న పరిస్థితికి అద్దంపడుతోందని బరష్ ఆవేదన వ్యక్తంచేశారు. కాగా గాజాలో ఇప్పటివరకు తీవ్ర పోరాటానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లోకి ఇజ్రాయెల్ బలగాలు చొచ్చుకుపోతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం యథేచ్ఛగా మారణహోమం కొనసాగిస్తోంది.

# 2498(ఏ) కేసుల్లో హడావుడి అరెస్ట్‌లు వద్దు




వరకట్న వేధింపుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు తాజాగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ 498 (ఏ) కేసు దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా 2022లో అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను సమర్థించింది. వరకట్న వేధింపుల కేసుల్లో భర్త లేదా అతడి కుటుంబ సభ్యులను తొందరపడి అరెస్ట్ చేయరాదని స్పష్టం చేసింది. దేశంలో ఇటీవలి కాలంలో వరకట్న వేధింపుల కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. చిన్న చిన్న కారణాలతో విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కడం ఒకటైతే.. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భర్త, అత్తమామలు, ఇతర బంధువులపై 498 (ఏ) కేసులు వేయడమూ మనం చూస్తున్నాం. కొన్ని సందర్భాల్లో ఇవి తప్పుడు కేసులని న్యాయస్థానాల్లో తేలడం, పిటిషనర్లకు హెచ్చరికలు, జరిమానాలు విధించడమూ వినే ఉంటాం. దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం 498 (ఏ) దుర్వినియోగమవుతోందని, అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలు సందర్భాల్లో వ్యాఖ్యానించింది కూడా.

ఈ నేపథ్యంలో మంగళవారం చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ ఎ.జి.మసీహలతో కూడిన బెంచ్ కొన్ని కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. వాటి ప్రకారం..

ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత కనీసం రెండు నెలలపాటు ఎలాంటి అరెస్ట్‌లు చేయకూడదు. ఈ సమయం వివాద పరిష్కారానికి అవకాశం కల్పిస్తుంది. ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత ఫిర్యాదులను ముందుగా ప్రతి జిల్లాలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలకు రిఫర్ చేయాలి. ఈ కమిటీలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, న్యాయ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ అధికారులు లేదా వారి సహచరులు ఉండాలి. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ సభ్యులను సాక్షులుగా న్యాయస్థానాలు పిలవకూడదు. వివాద పరిష్కారానికి ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలో జరిగే చర్చల్లో ఇరు పక్షాల వారు కనీసం నలుగురు బంధువులు (పెద్దవాళ్లు)లను భాగస్వాములుగా చేయాలి. ఆ తరువాత ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ తదుపరి చర్యల కోసం పోలీసులు, మేజిస్ట్రేట్లకు వివరణాత్మకమైన నివేదిక సమర్పించాలి. (ఇదంతా రెండు నెలల్లోపు పూర్తి కావాలి) ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ చర్చలు జరుగుతున్న సమయంలో పోలీసులు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడరాదు. అయితే సాధారణ విచారణను మాత్రం పోలీసులు కొనసాగించవచ్చు. కమిటీ సభ్యులకు, విచారణ అధికారులకు ప్రత్యేకమైన శిక్షణ కల్పించాలి. వివాదం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలోనే సమసిపోతే జిల్లా జడ్జీలు క్రిమినల్ కేసులను మూసివేయవచ్చు.

దుర్వినియోగం తగ్గుతుందా?

498(ఏ) దుర్వినియోగం తగ్గేందుకు ఈ కొత్త మార్గదర్శకాలు ఉపయోగపడతాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. చాలా సందర్భాల్లో ఏమాత్రం సంబంధం లేని కుటుంబ సభ్యులు తగిన పద్ధతి లేకుండానే అనవసరమైన వేధింపులకు గురవుతూంటారని, అలాంటి వాటిని ఈ మార్గదర్శకాల అమలుతో అరికట్టవచ్చునని వారు వివరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. సుప్రీంకోర్టు తాజా నిర్ణయానికి దారి తీసిన కేసులో భర్తతోపాటు అతడి తండ్రిని కూడా సుమారు వంద రోజులపాటు జైలు నిర్బంధం అనుభవించాల్సి వచ్చింది. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భార్య వేసిన కేసులో హత్యాయత్నం, మానభంగం వంటి ఆరోపణలూ చేయడంతో ఆ పరిస్థితి ఏర్పడింది.

# జస్టిస్ వర్మ కోసం టాప్ లాయర్లు..

# విచారణకు సీజేఐ దూరం





జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల ఆరోపణల వ్యవహారంలో శరవేగంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు పార్లమెంట్‌లో ఆయన్ని అభిశంసించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు.. సుప్రీం కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌పై ఇవాళ కీలక పరిణామం చోటుచేసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మ పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం వైదొలిగారు. ఈ పిటిషన్‌ను విచారించేందుకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయిస్తామని తెలిపారాయన. "బహుశా ఈ పిటిషన్‌ను నేను విచారణ చేయలేనుకుంటా. ఎందుకంటే.. జస్టిస్ సంజీవ్ ఖన్నా(మాజీ సీజేఐ) నేతృత్వంలో జరిగిన విచారణలో నేను భాగమయ్యాను. కాబట్టి దీన్ని వేరొక బెంచ్‌కు బదిలీ చేస్తా" అని పిటిషన్ తరపు న్యాయవాది కపిల్ సిబాల్‌కు సీజేఐ స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీన ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించి.. కాలిన స్థితిలో నోట్ల కట్టలు కనిపించాయి. 'న్యాయవ్యవస్థలో అవినీతి..' అంటూ ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. ఆయన్ని హుటాహుటిన అలహాబాద్ హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అదే సమయంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ముగ్గురు జడ్జిల కమిటీని ఏర్పాటు చేయించింది. ఆ కమిటీ తన నివేదికను అప్పటి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించగా.. ఆయన దానిని లేఖ రూపంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఆ నివేదిక ప్రకారం.. జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడ్డారని, స్వచ్ఛందంగా రాజీనామాకు ఆయన అంగీకరించలేదని, కాబట్టి ఆయన్ని తొలగించాలని ఇన్-హౌజ్ కమిటీ సిఫార్సు చేసింది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని సుప్రీం కోర్టులో జడ్జి యశ్వంత్ వర్మ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఇవాళ(బుధవారం) ఆయన తరపు లాయర్ కపిల్ సిబాల్ సీజేఐ బెంచ్‌ను కోరారు. జస్టిస్ వర్మ తరఫున కపిల్ సిబాల్‌తో పాటు ముకుల్ రోహత్గి, రాకేష్ ద్వివేది, సిద్ధార్థ్ లూథ్రాలాంటి టాప్ లాయర్లు వాదనలు వినిపిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే ఆయనపై అభిశంసనకు చర్యలు నడుస్తున్నాయి. ఇలాంటి అభిశంసన తీర్మానం కోసం లోక్‌సభలో కనీసం 100 మంది, రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు అభిశంసన నోటీసుపై సంతకం చేయాలి. అయితే జస్టిస్ వర్మ కేసులో ఇప్పటికే 145 మంది లోక్‌సభ సభ్యులు, 63 మంది రాజ్యసభ సభ్యులు ఇప్పటికే అభిశంసన నోటీసుపై సంతకం చేశారు. జడ్జి తొలగింపు కోసం భారత రాజ్యాంగంలోని 124, 217, 218 ఆర్టికల్స్ ప్రకారం నోటీసు దాఖలైంది. అయితే.. ఎంపీలు ఇచ్చిన అభిశంసన నోటీసును స్వీకరించిన కొన్ని గంటలకే రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి అయిన జగ్దీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

**నెక్స్ట్ ఏంటంటే..**

లోక్‌సభ స్పీకర్ , రాజ్యసభ ఛైర్మన్ సంయుక్తంగా ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఒకరు, ఓ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఓ ప్రఖ్యాత న్యాయవేత్త ఉంటారు. ఈ కమిటీకి నివేదిక సమర్పించడానికి మూడు నెలల గడువు ఇస్తారు. అయితే ఈ కమిటీ ముందు తన వాదనలు వినిపించేందుకు జస్టిస్ యశ్వంత్ వర్మకు అవకాశం(మూడుసార్లు) ఉంటుంది. గతంలో త్రీజడ్జి కమిటీ సమర్పించిన నివేదికతో పాటు జస్టిస్ వర్మ వాదనలు, సాక్ష్యాలను పరిశీలించాకే స్పెషల్ కమిటీ ఒక నివేదికను సమర్పిస్తుంది. ఈపై ఇరు సభల్లో ఆ నివేదికపై చర్చ జరిగాక.. అభిశంసన తీర్మానాన్నిప్రవేశపెడతారు. దానిని 2/3 మెజారిటీతో సభ్యులు ఆమోదించాక రాష్ట్రపతికి పంపిస్తారు. అప్పుడు ఆయన తొలగింపుపై రాష్ట్రపతి సంతకం చేసి ఉత్తర్వులు జారీ చేస్తారు. అయితే ప్రస్తుతం పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో ఆయన పిటిషన్ సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆగష్టు 21వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్నాయి. ఈ తరుణంలో ఆయన్ని తొలగించడం ఈ సెషన్‌లో సాధ్యం కాకపోవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్-పాక్ వివాదంపై పాతపాటే ఎత్తుకున్న అమెరికా.. దీటుగా జవాబిచ్చిన భారత్

భారత్-పాక్ విషయంలో అగ్రరాజ్యం అమెరికా మళ్లీ పాతపాటే ఎత్తుకుంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా పాత్ర కీలకమని పేర్కొంది. అంతర్జాతీయ శాంతి, భద్రతల అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో జరిగిన ఉన్నత స్థాయి చర్చలో అమెరికా రాయబారి డోరతీ షియా ఈ మేరకు వ్యాఖ్యానించారు. గత మూడు నెలల్లో ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా వివాదాలకు మధ్యవర్తిత్వం వహించడం, శాంతియుత పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంలో అమెరికా నిబద్ధతతో ఉంది. ఇటీవలే భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన కీలక పాత్ర పోషించింది' అని యూఎన్ భద్రతా మండలి బహిరంగ చర్చలో వ్యాఖ్యానించారు. అమె రికా వాదనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు ఐరాస భద్రతా మండలిలో భారత శాశ్వత రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ.. ఇరు



దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం అనేది కేవలం భారత్, పాకిస్థాన్ మధ్య నేరుగా జరిగిన సైనిక చర్చల ఫలితమేనని స్పష్టం చేశారు. పాక్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ వివాదంలో ఎవరి ప్రమేయం లేదని.. ఇదే విషయాన్ని అమెరికాకు కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పినట్లు భారత రాయబారి గుర్తు చేశారు.

## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ..




లోక్‌సభలో ఈ నెల 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం.. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం కేటాయించారు. ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో చర్చ జరగనుంది. చర్చ ముగిసిన తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చపై సమాధానం ఇవ్వనున్నారు. అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే రాజ్యసభలో 9 గంటలపాటు చర్చ జరగనుంది. జూలై 29 నుంచి చర్చ చేపట్టనున్నారు. రాజ్యసభలో కూడా చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. మహిళలు, చిన్నారులను వదిలేసి పురుష పర్యాటకులే లక్ష్యంగా కాల్చిచంపారు. కొన్ని నిమిషాల వ్యవధిలో మొత్తం 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో ఒకరు నేపాల్ జాతీయుడు కాగా, మిగతా వాళ్లంతా భారతీయులు. అయితే ఈ దాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది.

## ట్రంప్ 25 సార్లు అన్నారు



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారని దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు. అయినా, అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి.. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మరో సారి ట్రంప్ నోట అదే మాట..**

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధవిమానాలు కూలిపోయినట్టు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?'



**ముంబై:** మహారాష్ట్రలో కొనసాగుతున్న భాషా వివాదంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?.. అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది' అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో తాను ఉన్న సమయంలో ఇలాంటి భాషా వివాదాన్ని చూశానని తెలిపారు. ఒకరోజు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తాను కారులో ప్రయాణిస్తుండగా, రోడ్డు పక్కన ఒక వ్యక్తిపై పలువురు దాడి చేయడాన్ని తాను చూశానన్నారు. తరువాత తాను జోక్యం చేసుకుని, ఆరా తీయగా, బాధితుడు ఉత్తర భారతదేశానికి చెందిన లారీ డ్రైవర్ అని తెలిసిందన్నారు. అతను హిందీలో మాత్రమే మాట్లాడగలడని, అయితే దాడి చేసిన వారు అతనిని తమిళంలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారని తెలుసుకున్నానన్నారు. భాషపై ద్వేషాన్ని వ్యాప్తి చేయడం ప్రమాదకరమని గవర్నర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజలను విభజించడమే కాకుండా ఇతరులు రాష్ట్రానికి రాకుండా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కొత్త పరిశ్రమలు ఇక్కడికి రావని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవాలని, భాష ఎప్పుడూ హింస లేదా వివక్షకు కారణం కాకూడదని గవర్నర్ పేర్కొన్నారు. మనం మాతృభాషను చూసి గర్వపడుతూనే ఇతర బాషలను కూడా నేర్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గవర్నర్ వ్యాఖ్యలను సమర్థించిన మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ మాట్లాడుతూ 'మరాఠీ మన మాతృభాష. అది మనకు గర్వకారణం. అయితే ఎవరైనా మరాఠీలో మాట్లాడాలని బలవంతం చేయడం లేదా వారిపై దాడి చేయడం సరైనది కాదు. మనం కూడా మహారాష్ట్రను దాటి ఎప్పుడైనా బయటకు వెళతాం. అక్కడ ఎవరైనా తమిళం లేదా బెంగాలీలో మాట్లాడాలని డిమాండ్ చేస్తే మనం ఏం చేయగలం? అని ?ప్రశ్నించారు. అన్ని భాషలను గౌరవించాలని గిరీష్ మహాజన్ అన్నారు.

## దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం..

## నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్



అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్‌కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెఫుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

# జాతీయ క్రీడా పాలన బిల్లు పరిధిలోకి బీసీసీఐ!




ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలిఇకపై జాతీయ క్రీడా పాలన బిల్లు, 2025 పరిధిలోకి రానుంది. బుధవారం పార్లమెంటులో కేంద్ర సర్కారు జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టనుంది. బీసీసీఐ ప్రభుత్వ నిధులపై ఆధారపడనప్పటికీ జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరనున్న నేపథ్యంలో, ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డులో పారదర్శకత, అథ్లెట్-కేంద్రీకృత సంస్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుంది.ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ బీసీసీఐ "జాతీయ క్రీడా సమాఖ్య"గా గుర్తింపు పొందుతుంది. దీనితో ఇది ఇతర గుర్తింపు పొందిన సమాఖ్యల వలె అదే నియమాలు, పాలనా ప్రమాణాలు, వివాద పరిష్కార యంత్రాంగాలకు లోబడి ఉంటుంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత బీసీసీఐతో సహా అన్ని లు దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి. వివాదాలు తలెత్తిన సమయంలో బీసీసీఐ జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోకి వస్తుంది. బీసీసీఐతో సహా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల ఎన్నికల నుంచి ఎంపికల వరకు వివాద పరిష్కార సంస్థగా ట్రైబ్యునల్ పని చేస్తుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు ద్వారా ఎన్ఎస్ఎఫ్‌లపై ప్రభుత్వం నియంత్రణ ఉండదు.. క్రీడా సమాఖ్యల పాలనకు సహాయకారిగా మాత్రమే ప్రభుత్వం వ్యవహరిస్తుంది.జాతీయ క్రీడా ట్రిబ్యునల్: ఎంపికలు లేదా అంతర్గత ఎన్నికలకు సంబంధించినవి సహా బీసీసీఐతో కూడిన ఏవైనా వివాదాలు ఇప్పుడు త్వరలో ఏర్పడే జాతీయ క్రీడా ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించబడతాయి. కార్యనిర్వాహక సభ్యుల గరిష్ట వయోపరిమితి 70 నుండి 75 సంవత్సరాలకు పెరుగుతుంది. ఇది ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ (70) వంటి వారికి కొనసాగడానికి అవకాశం కల్పిస్తుంది. 2020లో సమాచార హక్కు చట్టం పరిధిలోకి వచ్చిన బీసీసీఐ, ఈ కొత్త చట్టంతో జాతీయ క్రీడా మండలి పర్యవేక్షణకు మరింతగా లోబడి ఉంటుంది. ఈ కొత్తగా ప్రతిపాదించిన సంస్థ పాలన, సమ్మతి, ఆర్థిక జవాబుదారీతనాన్ని పర్యవేక్షిస్తుంది. 2028 ఒలింపిక్స్‌లో పురుషులు, మహిళల క్రికెట్ శతాబ్దానికి పైగా మొదటిసారిగా ప్రదర్శించబడుతున్నందున ఈ చర్య అనివార్యంగా కనిపిస్తుంది.

### రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ వరకు

# ఆడటం కష్టమే..




ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు. 2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 %ు%20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లీ షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు. ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉండటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లీ, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్ట్‌లలో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉండటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. 'వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు' అని హర్భజన్ వివరించాడు. ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లీ, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల IPL సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. 'ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.' అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లీ, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.

# మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం

- వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం



ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్‌లో తొలిసారిగా టీ20 సిరీస్‌ను సొంతం చేసుకున్న టీమ్ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది.హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది. నాట్ సీవర్ (98బీ 105 బంతుల్లో 11ఐ4) గొప్పగా ఆడినా కానీ లాభం లేకుండా పోయింది. ఎమ్మా లాంబ్ (68), అలిస్ (44) రాణించినా ఇంగ్లాండ్ గెలవలేకపోయింది. అలా మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో ఓడిపోయింది.




# రసెల్‌కు ప్రత్యేక గౌరవం

వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ 37ఏళ్ల అండ్రూ రసెల్ తన ఇంటర్నేషనల్ కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20 సిరీస్‌లో భాగంగా తాజాగా జరిగిన రెండో మ్యాచ్‌తో రసెల్ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. కాగా, స్వదేశంలో జరిగే ఆస్ట్రేలియా సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల తర్వాత కెరీర్ ముగించనున్నట్లు రసెల్ ఇటీవలే ప్రకటన చేశాడు. ఇక తాజా మ్యాచ్‌తో రసెల్ 15ఏళ్ల కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడింది.ఈ మ్యాచ్ ఆరంభానికి ముందు వెస్టిండీస్- ఆస్ట్రేలియా ఆటగాళ్లు రస్సేల్‌కు మైదానంలో ఇరువైపులా నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ రసెల్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. అతడికి గోల్డెన్ బ్యాట్ బహుకరించారు. మ్యాచ్ అనంతరం రసెల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విండీస్ క్రికెట్ బోర్డు, అభిమానులకు థాంక్స్ చెప్పాడు. 'ఈ అవకాశం వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. సొంత (విండీస్) ప్రేక్షకుల ముందు చివరి మ్యాచ్ ఆడటం చాలా ఆనందంగా ఉంది. వెస్టిండీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ అనేక మ్యాచ్‌లు ఆడటం సంతోషంగా ఉంది. జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. నాకు ఇన్నేళ్ల కెరీర్‌లో మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు' అని రసెల్ అన్నాడు. కెరీర్‌లో చివరి మ్యాచ్‌లోనూ రసెల్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి రసెల్ రఫ్ఫాడించాడు. 15 బంతుల్లోనే 240 స్ట్రైక్ రేట్‌తో 36 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉండడం విశేషం. దీంతో విండీస్ 20 ఓవర్లలో 172 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఆసీస్ ఈ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి అందుకుంది. జోష్ ఇంగ్లిష్ (78 పరుగులు), కామెరూన్ గ్రీన్ (56) అదరగొట్టారు.2010లో రసెల్ టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. శ్రీలంకతో అరంగేట్రం చేశాడు. అయితే రసెల్‌కు అదే తొలి, ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఎక్కువగా టీ20, వన్డేల్లోనే ఆడాడు. 86 %ు%20 మ్యాచ్‌లలో వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 1122 పరుగులు చేశాడు. అలాగే 61 వికెట్లు పడగొట్టాడు. ఇక 56 వన్డేలు ఆడిన రసెల్ 1034 రన్స్ చేశాడు. 70 వికెట్లు కూల్చాడు. కాగా, వెస్టిండీస్ 2012, 2016లో టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ రెండు ప్రపంచకప్ జట్లలో రసెల్ సభ్యుడు.ా



# ఇండియన్ గ్రేటెస్ట్ ప్లేయర్స్ లిస్ట్ ప్రకటించిన శాస్త్రి

భారత మాజీ కోచ్, ప్రఖ్యాత కామేంటేటర్ రవి శాస్త్రి తాజాగా ఒక షోలో అడిగిన ప్రశ్నకు జవాబుగా ఒక జాబితాను ప్రకటించాడు. ఇండియా తరఫున ఆడిన ఐదుగురు గ్రేటెస్ట్ ప్లేయర్ల జాబితాలో కొందరు దిగ్గజాలకు చోటు దక్కలేదు. ఈ జాబితాలో సునీల్ గావస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీకి చోటు కల్పించాడు. దీనిపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దిగ్గజ క్రికెటర్లు అయిన సౌరవ్ గంగూలీ, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లేలను ఎలా శాస్త్రి విస్మరించాడంటూ ఆయా ఆటగాళ్ల అభిమానులు కాస్త ఫైర్ అయ్యారు. వారి ఘనతలను ఏకరువు పెడుతూ, సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. నిజానికి శాస్త్రి ప్రకటించిన జాబితాలో ఐదుగురు ఉద్ధండులే అయినా, తమ అభిమాన ప్లేయర్ కు చోటిస్తే బాగుండేనని పేర్కొంటున్నారు. ఇక ఈ ఐదుగురుని సెలెక్ట్ చేయడం వెనకాల శాస్త్రి తన ఐడియాలజీని ప్రకటించాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను సాధించిన సచిన్ కు తాను నెంబర్ వన్ పొజిషన్ ఇస్తానని శాస్త్రి పేర్కొన్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో 24 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ తోపాటు వంద సెంచరీలను సాధించడం తిరుగులేని రికార్డనిపేర్కొన్నాడు. అలాగే టెస్టులు వన్డేల్లో అత్యధిక పరుగులు, అత్యధిక అర్ధ సెంచరీలు, అత్యధిక మ్యాచ్ లు ఆడిన ఘనత ఇలా చాలా రికార్డులు సచిన్ పేరిట ఉన్నాయి. అలాగే తను ఆడిన కాలంలో ఎందరో మేటి బౌలర్లను తను ఎదుర్కొన్నాడని గుర్తు చేశాడు. ఆ తర్వాత స్థానంలో వివిధ ఆటగాళ్లను పేర్కొన్నాడు. అందులో సునీల్ గావస్కర్.. ఇండియా తరఫున లెజెండరీ పొజిషన్ ను అందుకున్న తొలి ప్లేయరని గుర్తు చేశాడు. టెస్టుల్లో పదివేల పరుగుల రన్స్ క్లబ్ ని స్థాపించింది గావస్కర్ అని తెలిపాడు. అలాగే 1983 వన్డే ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో తను సభ్యుడని గుర్తు చేశాడు. ఇక మిగతా ముగ్గురిలో ఎవరి ప్రత్యేకత వారికే నిలుస్తుంది. ముఖ్యంగా కపిల్ దేవ్ సారథ్యంలో వన్డే ప్రపంచకప్ ను భారత్ తొలిసారిగా సాధించింది. మేటి ఆల్ రౌండర్ గా తనను ఇప్పటివరకు పరగణిస్తారు. ఇక కోహ్లీ విషయానికొస్తే సచిన్ తర్వాత ఆ స్థాయిలో పేరు తెచ్చుకున్న ఆటగాడు కోహ్లీనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఛేజ్ మాస్టర్ గా తను గుర్తింపు పొందాడు. అలాగే సచిన్ 49 వన్డే సెంచరీల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు. మరోవైపు ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా ఉన్న కాలంలో భారత్ కు స్వర్ణయుగం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మూడు ఐసీసీ టైటిల్స్ ని సాధించిన ఏకైక భారత కెప్టెన్ గా తను రికార్డులకెక్కాడు. హెలికాప్టర్ లాంటి షాట్లతో క్రికెట్ ను మరింత ఉత్తేజితం చేశాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏదేమైనా శాస్త్రి తాజా జాబితాలో భారత అభిమానుల్లో కొత్త చర్చ నడుస్తోంది.



## నాలుగో టెస్ట్: జైస్వాల్ హాఫ్ సెంచరీ..

# సచిన్, అజార్ రికార్డు సమం

మాంచెస్టర్: ఇంగ్లండ్‌తో ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. తొలి వికెట్‌కి కెఎల్ రాహుల్‌తో కలిసి 94 పరుగుల భాగస్వామ్యాన్ని జత చేశాడు. అయితే వోక్స్ వేసిన 30వ ఓవర్ చివరి బంతికి రాహుల్(46) క్రాలీకి క్యాచ్ ఇచ్చి హాఫ్ సెంచరీకి చేరువలో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి జైస్వాల్ నిలకడగా ఆడుతున్నాడు. గత మ్యాచ్‌లో పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డ జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లను ధీటుగా ఎదురుకుంటూ పరుగులు సాధిస్తున్నాడు.ఈ క్రమంలో 96 బంతుల్లో 9 ఫోర్లు 1 సిక్సు సాయంతో అర్ధ శతకం సాధించాడు. ప్రస్తుతం 39 ఓవర్లు ముగిసేసరికి భారత్ 1 వికెట్ నష్టానికి 120 పరుగులు చేసింది. క్రీజ్‌లో జైస్వాల్(58), సుదర్శన్(13) ఉన్నారు. ఈ క్రమంలో జైస్వాల్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్‌పై 1000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఇంగ్లండ్‌పై అత్యంత వేగంగా వెయ్యి పరుగులు సాధించిన రెండో ఆటగాడిగా జైస్వాల్ నిలిచాడు. 16 ఇన్నింగ్స్‌లోనే ఈ రికార్డు సాధించి భారత మాజీ కెప్టెన్ అజారుద్దీన్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును సమం చేశాడు. రాహుల్ ద్రవిడ్ మాత్రం ఈ మైలురాయిని 15 ఇన్నింగ్స్‌లో సాధించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా


రెజీనా.

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను' అని చెప్పారు.

# హాట్ కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది.. నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు- రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.



# సూర్య బర్త్‌డే స్పెషల్.. 'కరుప్పు' టీజర్



సూర్య తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులలో కూడా మంచి ఫాలోయింగ్ ఉన్న హీరో. ఆయన చేసిన సినిమాలు తెలుగు ప్రేక్షకులకి కూడా బాగానే కనెక్ట్ అవుతుంటాయి. ప్రస్తుతం ఆయన తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో కలిసి సినిమా చేస్తున్నారు. అలాగే తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో 'కరుప్పు' అనే సినిమా కూడా చేస్తున్నారు. నేడు సూర్య బర్త్‌డే సందర్భంగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌లో సూర్య తన ప్రత్యేక వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. టీజర్‌లో "నా పేరు సూర్య.. నాకు ఇంకోపేరు కూడా ఉంది", "ఇది మన టైమ్" వంటి డైలాగ్స్ బాగున్నాయి. 'జై భీమ్' తర్వాత మళ్లీ సూర్య న్యాయవాది పాత్రలో కనిపించబోతున్నారని తెలుస్తోంది.డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ బాణీలు అందిస్తున్నారు. సీనియర్ నటి త్రిష కథానాయికగా నటిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు: నిత్యామీనన్



బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ-జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# సైమా 2025లో టాప్ నామినేటెడ్ సినిమాలివే!

సౌత్ సినీ లోకం ఎంతగానో ఎదురుచూస్తున్న సైమా 2025కు రంగం సిద్ధమైంది. ప్రతీ ఏటా లాగే ఈ ఏడాది కూడా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ వేడుక జరగబోతుంది. 2012లో మొదలైన ఈ సైమా వేడుకలు పన్నెండేళ్లుగా సక్సెస్‌ఫుల్ గా జరుగుతుండగా ఇప్పుడు 13వ ఎడిషన్ కు సైమా ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 5,6 తేదీల్లో దుబాయ్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీల నుంచి ఉత్తమ ప్రతిభను కనపరిచిన సినిమాలను, నటీనటులను గుర్తించి వారిని సత్కరించే సైమా వేడుకలు గత రెండేళ్లుగా దుబాయ్ లోనే జరుగుతున్నాయి. తాజాగా నామినేషన్స్ లిస్ట్ ను సైమా అవార్డుల కమిటీ రిలీజ్ చేయగా అందులో తెలుగులో ఎక్కువ నామినేషన్స్ తో పుష్ప2 సినిమా టాప్ లో నిలిచింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప2 సినిమాకు సైమాలో 11 నామినేషన్స్ దక్కాయి. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులను సృష్టించిన సంగతి తెలిసిందే. పుష్ప2 తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శక్వంలో వచ్చిన కల్కి 2898ఏడీ సినిమాకు 10 నామినేషన్స్ దక్కాయి. ఆ తర్వాత తేజ సజ్జ- ప్రశాంత్ వర్మ కలయికలో వచ్చిన హనుమాన్ సినిమాకు కూడా 10 నామినేషన్స్ వచ్చాయి. గతేడాది రిలీజైన ఈ మూడు సినిమాలూ ఆడియన్స్ నుంచి విపరీతమైన ఆదరణ అందుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షాన్ని కూడా కురిపించాయి. కాగా తమిళంలో అమరన్ సినిమాకు 13 నామినేషన్స్ దక్కగా, లబ్బర్ పందు కు 8, వాళై కు 7 నామినేషన్స్ వచ్చాయి. కన్నడలో భీమాకు 9 నామినేషన్స్, కృష్ణ ప్రణయ సఖికి 9, ఇబ్బని తబ్బిడ ఇలియాలి కి 7 నామినేషన్స్ వచ్చాయి. మలయాళంలో పృథ్వీరాజ్ సుకుమారన్ ఆడు జీవితంకు 10 నామినేషన్స్ తో టాప్ లో ఉండగా, ఏఆర్ఎం9, ఆవేశం 8 నామినేషన్స్ దక్కాయి.

